క్లుప్తంగా...

వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం



శ్రీసాయినగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నందికంటి శ్రీధర్

అల్వాల్: ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర శుక్రవారం వినాయక్‌నగర్‌లోని శ్రీసాయినగర్, గోకుల్‌నగర్ తదితర ప్రాంతాల్లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందికంటి శ్రీధర్ గడప గడపకు తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, దోమలు, కుక్కల బెడద, ఆసరా పెన్షన్‌లు, రేషన్ కార్డులు తదితర సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్, మీడియా కన్వీనర్ గుత్తి రాంచందర్, ఎంఆర్. శ్రీనివాస్ యాదవ్, సాయికుమార్, దుర్గాసాయి, మోమిన్‌బాష తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువ నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మల్లాపూర్ : రూ. 1.20 కోట్లతో రైతు బజార్ నుంచి సెంట్ పీటర్స్ స్కూల్ మీదుగా శాంతి గార్డెన్స్ నుంచి షీల్డ్ చాంబర్ వరకు నిర్మిస్తున్న వరద కాల్వ పనులను జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని, బారికేడ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇంజినీర్ రూప, అసిస్టెంట్ ఇంజినీర్ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, టీఆర్‌ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

అల్వాల్: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సత్యం ఎన్‌క్లేవ్, ఎస్‌ఆర్ సంజీవరెడ్డి గార్డెన్ ప్రధాన రోడ్డులో రూ. 13 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రాంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెరువులోకి వస్తున్న మురుగు నీరు



వాకింగ్ ట్రాక్‌లో మద్యం బాటిళ్లు



చెరువులో మట్టి కుప్పలు

నాడు అదే ఆధారం.. నేడు కాలుష్య కాసారం

సుందరీకరణకు నోచుకోని చిన్న చెరువు

- గతంలో తాగు, సాగునీటికి ప్రధాన వనరు
- నేడు డ్రైనేజీ నీటితో నిండి కంపు కొడుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు
- నేరుగా చెరువులోకి చేరుతున్న మురుగు నీరు



చెత్తాచెదారంతో నిండిన చిన్న చెరువు

రామంతాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిక్ట మిషన్ కాకతీయ పథకంలో భాగంగా పలు చెరువులను సుందరీకరించి మినీ ట్యాంక్ బండ్‌లుగా తీర్చిదిద్దుతోంతి. అయితే ఇందుకు భిన్నంగా గతంలో పంట పొలాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించిన రామంతాపూర్‌లోని పలు బస్తీలో, కాలనీల మధ్యలో ఉన్న చిన్న చెరువును మాత్రం పట్టించుకోవడం లేదు. చెత్తాచెదారంతో పాటు చెరువులోకి డ్రైనేజీ నీరు చేరడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో చెరువు పరిసరాల్లోని పలు బస్తీలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శిఖం భూములపై కేసులు..

- చిన్న చెరువు సంబంధించిన శిఖం భూములపై ఓ వ్యక్తి కోర్టులో కేసు వేశాడు. ఈ భూములు తమకు చెందినవేనని దేవాదాయ శాఖ కూడా పిటీషన్ దాఖలు చేసింది. చెరువులోని కబ్జాలను తొలగించి చెరువును సుందరీకరించాలంటూ స్థానిక ప్రజా సంకల్పం గ్రూప్ స్వచ్ఛంద సంస్థ, గంగపుత్ర సంఘం, సేవల్ లేక్ కన్వీనర్ ప్రముఖ పర్యావరణ సామాజిక వేత్త లుబన సరావత్ లోకాయుక్తలో కేసులు దాఖలు చేయడంతో సుందరీకరణ పనులు అటకెక్కాయి.

30 ఏళ్లుగా నిర్లక్ష్యం..

- గత 30 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు చెరువు అభివృద్ధి, చెరువు స్థలం కబ్జాలు అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానిక సంక్షేమ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.



ఆందోళన చేస్తున్న వాకర్స్ సంఘం సభ్యులు (ఫైల్)

- గతంలో 19 ఎకరాల 8 గుంటల విస్తీర్ణంలో ఉండే ఈ చెరువు నేడు కబ్జాలకు గురై పది ఎకరాలకు కుంచించుకుపోయింది. చెరువు సమీపంలోని పలు బస్తీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో నేరుగా కలిస్తుండటంతో కాలుష్య కాసారంగా మారింది. చెరువు నుంచి వచ్చే దుర్వాసనతో పరిసర ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.
- దీనికితోడు నిత్యం పారిశుద్ధ్య సిబ్బంది చెరువు పరిసరాలను శుభ్రం చేసి సేకరించే చెత్తను చెరువు ఒడ్డున పడేసి నిప్పు పెడుతున్నారు. దీంతో ఈ ప్రాంతం గుండా వెళ్లే వాహనదారులతో పాటు స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు.
- సుందరీకరణ పేరుతో తూతుమంత్రంగా పనులు చేపట్టారు. పాక్షికంగా నిర్మించిన వాకింగ్ ట్రాక్ మందుబాబులకు అడ్డగా మారింది.
- చెరువులో మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకుని దుర్వాసన అరికట్టాలంటూ ఇటీవల మార్నింగ్ అసోసియేషన్ సభ్యులు చెరువు వద్ద ఆందోళన చేపట్టారు.
- ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెరువుపై న్యాయస్థానంలో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుకోవాలని, చెరువు సుందరీకరణ పనులు చేపట్టి వాకింగ్ ట్రాక్ నిర్మించాలని కోరుతున్నారు.

ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి



రామంతాపూర్ చిన్న చెరువును అన్ని విధాల అభివృద్ధి చేసి పూర్తి స్థాయిలో సుందరీకరించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. అయితే చెరువుపై న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయని కొందరు పనులను అడ్డుకుంటున్నారు. త్వరలోనే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాం

– బండారు శ్రీవాణి వెంకట్రావ్, రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్

మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలి



రామంతాపూర్ చిన్న చెరువును పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి అడపాదడపా సుందరీకరణ పనుల పేరుతో పాక్షికంగా పనులు చేపట్టి వదిలేశారు. ఇప్పటికై నా చెరువును మిషన్ కాకతీయ పథకం కింద అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలి.

– మహేందర్ ముదిరాజ్, వాకింగ్ క్లబ్ సభ్యుడు

పార్కులను అభివృద్ధి చేయాలి



జీహెచ్‌ఎంసీ అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ పరిధిలో పార్కులను అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆమె జీహెచ్‌ఎంసీ ఈఈ నాగేందర్ హార్టికల్చర్ అధికారి మేధాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ పార్క్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, బాలాజీ ఎన్‌క్లేవ్ పార్కులో బోర్లు ఎత్తు పెంచాలని, కల్యాణపురి పార్కులో వాకింగ్ ట్రాక్, పిల్లలకు క్రీడా పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. పార్కుల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏఈ రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు నివారణకు చర్యలు



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: అల్వాల్ డివిజన్ పరిధిలో వరద ముంపు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సత్తెమ్మనగర్, మల్లారెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాల కారణంగా సత్తెమ్మనగర్ ముంపునకు గురవుతుందని నీరు ఎప్పటికప్పుడు వెళ్లే విధంగా ఔట్‌లెట్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను అడ్డుకుంటాం



మాట్లాడుతున్న బీజేపీ నేతలు

ఉప్పల్: స్కైవాక్ వంతెన ప్రారంభోత్సవానికి వస్తే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను అడ్డుకుంటామని ఉప్పల్ సర్కిల్ బీజేపీ నేతలు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, గోనే శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మహాంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, గోనే అంజయ్య, రేవల్లి రాజు,డప్పు దత్తసాయిలతో కలిసి మాట్లాడారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు జరగనివ్వకుండా అడ్డుకుంటున్నారని, రోడ్డు విస్తరణ పనులకు అడ్డంకులు సృష్టిస్తూ, దత్తత తీసుకున్న కాలనీలను గాలికి వదిలేసి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఉప్పల్‌కు వస్తావంటూ ప్రశించారు. బీఆర్‌ఎస్ వల్ల ఉప్పల్‌కు ఒరిగిందేమీ లేదని, డిగ్రీ కళాశాల మాటే ఎత్తడం లేదన్నారు. ఏళ్లు గడుస్తున్నా బస్సు టర్మినల్‌ను నిర్మించుకోలేని అసమర్థ పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఉప్పల్ స్కైవాక్ వంతెన ప్రారంభానికి వస్తే అడ్డుకుని తీరుతామని వారు హెచ్చరించారు.

కళ్లద్దాల పంపిణీ

మల్లాపూర్: మధురా చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నాచారంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల్లో అవసరమైన 110 మందికి శుక్రవారం నాచారం బాబానగర్ సెంట్ ఏంజెల్స్ హైస్కూల్లో కళ్ల అద్దాల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగిడి లక్ష్మారెడ్డి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు, మందుల పంపిణీ, పేద మహిళలకు ఉపాధి కల్పన లక్ష్యంగా కుట్టు మెషిన్లు, అల్లికలు, ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణ, ఉచిత కంప్యూటర శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహకాలు, స్టడీ మెటీరియల్, నిరుద్యోగులకు జాబ్ మేళా తదితర కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, భద్రయ్య, ఫసియుద్దీన్, వంజరి సంతోష్, చందు, మల్లేష్ యాదవ్, మునిభేగం, లీలావతి, భారతమ్మ, సుజాత నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

చెత్త సేకరణపై అవగాహన

మేడ్చల్: చెత్తను సేకరించే కార్మికులకు ప్రజలు వేర్వేరుగా తడి ,పొడి చెత్తను ఇవ్వాలని రాయిలాపూర్ సర్పంచ్ నర్మద గోపాల్‌రెడ్డి అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా రాయిలాపూర్ గ్రామంలో అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మావతి, ఎంపీఓ రవి, కార్యదర్శులు, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ తదితరులు

కల్యాణ వైభోగమే...

ఘనంగా జయగిరి లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని జేఎల్‌ఎస్‌నగర్‌లో జయగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామివారి జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం స్వామివారి మూలమంత్ర హవనము, 11 గంటలకు స్వామివారి కల్యాణం, మహానివేదనం, హారతి, మంత్రపుష్పం, బలిహరణ, తీర్థ ప్రసాద వితరణ, భక్తులకు ఆశీర్వచనము, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ (ఊరేగింపు) నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, టీటీడీ స్థానిక సంస్థల తెలంగాణ కమిటీ సలహాదారులు రమణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అరుణ్‌సింగ్, అర్చకులు రఘుకిరణాచార్యులు, సాదు పరమేష్, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ అరుణ్ సింగ్

తెలంగాణలో బీజేపీ గెలుపు ఖాయం



మలికార్జునగర్‌లో గోడలపై కమలం గుర్తు వేయిస్తున్న బీజేపీ నేతలు

గౌతంనగర్: తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాశంషెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్‌లు 88 ,89, 90 మల్లికార్జుననగర్‌లో 'దీవార్‌పే లిఖ్నా అభియాన్' (గోడలపై రాయడం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో గోడలపై కమలం పువ్వు గుర్తును రూపొందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, వెంకట్‌యాదవ్, అమర్‌నాథ్, మంజుల, బాలసుబ్రహ్మణ్యం, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

నాగోలు యానిమల్ కేర్ సెంటర్‌లో కుక్కల మృత్యువాత?

- సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్
- అధికారులపై చర్య తీసుకోవాలని జంతు ప్రేమికుల డిమాండ్

నాగోలు: నాగోలు ఫతుల్లాగూడలోని జీహెచ్‌ఎంసీ యానిమల్ కేర్ సెంటర్‌లో వీధి కుక్కల మృత్యువాత పడుతున్నాయని జంతువు ప్రేమికులు ఆరోపిస్తున్నారు. యానిమల్ కేర్ సెంటర్‌కు వీధి కుక్కలను తీసుకొచ్చి వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి మళ్లీ వదిలేస్తుంటారు. అయితే గత వారం రోజులుగా ఈ యానిమల్ సెంటర్‌లో ప్రతి రోజూ 30 వరకు కుక్కలు చనిపోతున్నాయని, వాటి రోజుల తరబడి ఆహారం పెట్టకపోవడంతో మృత్యువాత పడుతున్నాయని జంతుప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా కుక్కలను నాగోలు వెటర్నరీ కేంద్రంలో దహనం చేస్తున్నారంటున్నారు. అంతేకాకుండా, వెటర్నరీ వైద్యులకు బదులు ఔట్ సోర్సింగ్ కార్మికులతో కుక్కలకు సర్జరీలు చేయిస్తున్నట్లు వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యానిమల్ కేర్ సెంటర్‌లో మృతి చెందిన కుక్కల ఫొటోలు తీసి శుక్రవారం సోషల్ మీడియాలో పెట్టారు. ఈ ఘటనపై విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నారు...

ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ యానిమల్ కేర్ సెంటర్ అధికారి జేవ్యా నాయక్ మాట్లాడుతూ, జీహెచ్‌ఎంసీ కుక్కల రెస్క్యూసెంటర్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నడుస్తోందన్నారు. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి రోజూ 100 వరకు వీధి కుక్కలను సర్జరీల కోసం యానిమల్ కేర్ సెంటర్‌కు తీసుకొస్తారన్నారు. వీటిలో అనారోగ్యంతో ఉన్న మూడు, నాలుగు కుక్కలు చనిపోతున్నాయని తెలిపారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన డాక్టర్లు మాత్రమే కుక్కలకు కుటుంబ నియంత్రణ సర్జరీలు చేస్తారని తెలిపారు. అనారోగ్యంతో మృతి చెందిన కుక్కలను ప్రతి రోజు వేరే ప్రాంతాలకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తరలిస్తారని, అయితే, గతంలో ఇక్కడ పని చేసి మానేసిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చనిపోయిన కుక్కల ఫొటోలను బయటకు పంపి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby intimated that my client Smt. PEDDINTI SUBHA PRADA W/o. P. MadhuBabu R/o. 12-11-181, Flat No. 201, 3rd Floor, Akanksha Avenue, Brahman Basthi, Warasiguda, Secunderabad - 500 061 along with her family members are intending to purchase the below-mentioned schedule property from the holders of the Agreement of Sale Cum General Power of Attorney with Possession vide Registered Document No. 7256/2022 dated. 15.10.2022 duly registered before SRO, Malkajgiri executed by Smt Varapala Koteswaramma W/o. V. Malyadri R/o. Ippagunta, Prakasam District, Andhra Pradesh in favour of (1.) K. Srinivasulu S/o. (Late) K. Nagaiah R/o. Moulali, Hyderabad (2.) Puladas Venkata Ramana Murthy S/o. (Late) P. Vishwanatham R/o. Moulali, Hyderabad (3.) Ch. Satish S/o. Ch. Venkaiah R/o. Dr. A.S.Rao Nagar, Hyderabad (4.) J. Srinivasa Rao S/o. (Late) J. Chinna Rao R/o. Moulali, Hyderabad (5.) Appala Satyavardhan S/o. (Late) A. Goverdhan R/o. Moulali, Hyderabad, and (6.) J. Satyanarayana S/o. (Late) J. Chinna Rao R/o. Dr. A.S.Rao Nagar, Hyderabad. And the said Varapala Koteswaramma W/o. V. Malyadri had purchased the schedule property from Sri Pasam Hari Krishna S/o. Pasam Venkata Surya Prasad Rao represented by his father as GPA Holder Sri Pasam Venkata Surya Prasad Rao S/o. (Late) Pasam Satyanarayana through Registered Sale Deed bearing Document No. 5955/2021 dated. 13.08.2021 duly registered at SRO, Malkajgiri, and the said GPA is validated by District Registrar, Medchal-Malkajgiri District vide File No. 6469/E/Val/2021 dated. 23.07.2021. And the said Sri Pasam Hari Krishna had purchased the schedule property from M/s. Shaili Estates Private Limited Rep by its Managing Director Sri J. Krishna Rao through Registered Sale Deed Doc. No. 2932/2002 dated. 19.09.2002 duly registered at SRO, Malkajgiri

SCHEDULE OF PROPERTY

All that is part and parcel of land, constructions, and developments being made/made on Plot No. 19 (Part) and 20 (Part) in Survey No. 162/Part and 163/Part, admeasuring 192.50 Sq.yds or 160.93 Sq.Mts, situated at YAPRAL Village, within the limits of Greater Hyderabad Municipal Corporation, Malkajgiri Circle, Alwal Mandal, Medchal-Malkajgiri District and bounded on North: Plot No. 19 (PART) and 20 (PART), South: Plot No. 18 and 17, East: 40'-0" Wide Road and West: Plot No. 20 (PART).

If anyone of the General Public, family members of the above-mentioned person(s), or any other person (s) who has any dispute(s), interest(s), claim(s), share(s), etc on the above-said schedule of property preventing my client from entering into sale transaction with the above said members, may within Seven (7) days of this Public Notice may contact the undersigned with necessary documentary proof(s) substantiating his/her/their objection(s)/claim(s)/dispute(s)/ interest(s) /share(s), etc., failing which, my client shall proceed with the sale transaction with the above said members with respect to the above-mentioned schedule of property as if there are no claim(s) from any third party and thereafter no claim(s)/dispute(s)/objection(s), etc shall be entertained and my client shall not be responsible for any loss sustained by any person(s), thereafter.

Sd/ B. RAKESH, B. Tech, MBA (U.K), LL.M (NALSAR)
K. Srilakshmi Durga, Advocates
Office: Plot No. 105, 2nd Floor, Road No. 18, Prashasan Nagar, Jubilee Hills, Hyderabad-500033 and also at Flat No. 102, 1-5-16/A/B, Jeevan Mansion, Opp. PNB Bank, Musheerabad, Secunderabad - 500 020,
Contact No. 8985042070